నమస్తే తెలంగాణ
www.namasthetelangaana.com
మన పత్రిక మన ఆత్మగౌరవం

బెలారస్‌లో

వైద్య విద్యకు మంచి అవకాశాలు



మాట్లాడుతున్న డా.ఇహర్ పాల్ట్‌సా, డా. రాజారామ్

బంజారాహిల్స్ (నమస్తే తెలంగాణ): బెలారస్ దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నత వైద్యవిద్యను భారత విద్యార్థులు అందిపుచ్చుకోవాలని గోమెన్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ ఆఫ్ బెలారస్ వైస్ డీన్ డా. ఇహర్ పాల్ట్‌సా కోరారు. బెలారస్‌లో వైద్య విద్యపై ఉన్న అనేక అవకాశాలపై అవగాహన కల్పించేందుకు శనివారం బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని ఫార్చ్యూన్ వల్లభ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెడికో అబ్రాడ్ సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ వి.రాజారామ్, డైరెక్టర్ లావణ్యతో కలిసి మాట్లాడారు. యూరోపియన్ కరిక్యులమ్‌తోపాటు అత్యున్నతమైన ప్రమాణాలతో తమ యూనివర్సిటీ విద్యను అందిస్తున్నదని అన్నారు. భారతీయ విద్యార్థులకు కావాల్సిన స్నేహపూర్వక వాతావరణంతో పాటు భద్రతకు భరోసా ఇస్తుండడంతో అనేకమంది విద్యార్థులు తమ యూనివర్సిటీలో వైద్య విద్యను అభ్యసిస్తున్నారన్నారు. నీట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు మెడికో ఆబ్రాడ్ సంస్థ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియలో సహాయం అందిస్తున్నామని సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ రాజారామ్ తెలిపారు.

Page No:- 21, Date: 17/06/2018, Sunday